ప్రజాశక్తి

శనివారం 24 మే 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







కృష్ణాజిల్లా మినీ మహానాడులో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

అభివృద్ధికి ప్రణాళికలు

- టిడిపి కృష్ణాజిల్లా మినీ మహానాడులో మంత్రులు వాసంశెట్టి, కొల్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : వచ్చే మూడేళ్లలో కష్ణా జిల్లాను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. టిడిపి కష్ణాజిల్లా మినీ మహానాడు జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ రావు అధ్యక్షతన శుక్రవారం మచిలీపట్నంలోని సత్య కాన్వెన్సన్ హాలులో జరిగింది. మినీ మహానాడులో మంత్రి వాసం శెట్టి మాట్లాడుతూ గత 11 నెలల కాలంలో జిల్లాలో రూ.360 కోట్లతో అభివద్ధి పనులు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులకు

(మిగతా 2లో)

జిజిహెచ్‌లో కోవిడ్ ఐసోలేషన్ వార్డు

- ప్రత్యేక వైద్య సిబ్బందితో ఏర్పాట్లు

ప్రజాశక్తి - హెల్త్‌యూనివర్సిటీ : రాష్ట్రంలో కోవిడ్ పాజిటివ్ కేసులు క్రమంగా పెరుగుతుండటంతో ఎన్‌టిఆర్ జిల్లా ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కోవిడ్ కేసులు పెరిగితే చికిత్స అందించేందుకు విజయవాడ కొత్త ప్రభుత్వాస్పత్రిలో అన్ని ఏర్పాట్లు చేశారు. చికిత్స అందించేందుకుగాను ప్రత్యేకంగా ఐసోలేషన్ వార్డు ఏర్పాటు చేశారు. పూర్తి స్థాయి వెంటిలేషన్ సౌకరం ఉన్న వార్డును ఇందుకు కేటాయించారు. నిరంతరం వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది నియమించారు. అలాగే కోవిడ్ అనుమానితులకు పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా ల్యాబ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. కోవిడ్‌పై ప్రజలకు మరోసారి అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు.



ప్రైవేటు ట్రావెల్స్ దందా

- చోద్యం చూస్తున్న అధికారులు
- విజయవాడ బస్టాండ్ వద్ద రోడ్డుపైనే వాహనాల నిలిపివేత
- రాత్రి 9 తర్వాత ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- ఆర్‌టిసి ఆదాయానికి భారీగా గండి
- ఏజెంట్లు, బ్రోకర్ల ద్వారా ప్రయాణీకులను ఆకర్షిస్తున్న వైనం

ప్రజాశక్తి - విజయవాడ

ప్రయివేటు ట్రావెల్స్, ఇతర వాహనాల తాకిడి ఎక్కువ కావడంతో ఆర్టీసీ రాబడికి భారీ మొత్తంలో గండిపడుతోంది. పలు ట్రావెల్స్ యాజమాన్యాలు రెచ్చిపోతూ తమ వాహనాలను ఇష్టారాజ్యంగా నడపుతూ, భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయివేటు ట్రావెల్స్ వారు విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, విశాఖపట్నం తదితర నగరాలు వంటి సుదూర ప్రాంతాలకు ప్రయాణీకులను తరలిస్తుంటారు. ప్రతి రోజూ రాత్రి 9 గంటల నుంచి అర్ధరాత్రి వరకు విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌ను చుట్టుముడుతున్నారు. ఏజెంట్లు, బ్రోకర్ల ద్వారా ప్రయాణీకులను తమవైపు తిప్పుకుంటున్నారు. బస్టాండ్ ఎదురుగానే ప్రధాన రహదారిపై గంటల తరబడి పార్కింగ్ చేసి, ప్రయాణీకులను ఎక్కిస్తున్నారు. ఆర్‌టిసి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రయివేటు ట్రావెల్స్, ఇతర వాహనాలను పార్కింగ్ చేసి బస్టాండ్‌లోని ప్రయాణీకులను ఆకర్షిస్తున్నారు. ఆర్టీసి బస్టాండ్ ప్రాంతాల్లో ప్రైవేటు ట్రావెల్స్‌గానీ, ఇతర వాహనాలు గానీ పార్కింగ్ చేసి, ప్రయాణీకులను ఎక్కిస్తుంటే చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం ఆర్‌టిసి, ఆర్‌టిఎ, పోలీసు అధికారులకు ఉంది. కానీ ఏ ఒక్కరిపై కేసు నమోదు చేయడం కానీ, జరిమానాలు విధించడంగానీ, సదరు యాజమాన్యాల వారిని హెచ్చరించడం వంటి చర్యలుగానీ మచ్చుకైనా కనిపించవు. ప్రయివేటు ట్రావెల్స్ దందాపై మీడియాలో కథనాలు వస్తే రెండు మూడు రోజులపాటు ఆర్‌టిసి అధికారులు హడావుడి చేస్తుంటారు. రహదారిపై ఎటువంటి వాహనాన్ని పార్కింగ్ చేయించకుండా పెట్రోలింగ్ చేస్తూ కనిపిస్తుంటారు. ఆ తర్వాత కథ మామూలే. ఇటువంటి వ్యవహారాలు అధికారులు చూస్తుండగానే నిత్యం జరుగుతూనే ఉంటున్నాయి. విజయవాడ బస్టాండ్ ప్రాంతంలో ఆర్‌టిసి బస్సులకు సమాంతరంగా ప్రైవేటు ట్రావెల్స్‌వారు, ఇతర ప్రైవేటు వాహనదారులు పోటాపోటీగా వాహనాలను నడుపుతూ రోజుకు లక్షల్లోనే ఆర్టీసి రాబడికి గండికొడుతున్నారు. అయినా ఆయా శాఖల అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారు. ట్రావెల్స్ మధ్య కూడా పోటీ పెరిగిపోతున్న నేపథ్యంలో పలు సందర్భాల్లో రహదారిపైనే గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఆర్‌టిసి సిబ్బందికీ, ప్రైవేటు ట్రావెల్స్ సిబ్బందికీ మధ్య కూడా తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరుగుతున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ వారు రెచ్చిపోతూ ఘర్షణకు సైతం సిద్ధపడుతున్నారు. రాత్రి తొమ్మిది గంటల తర్వాత ప్రైవేటు ట్రావెల్స్ హడావుడితో బస్టాండ్ ఎదురు ప్రధాన రహదారిపై విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో సాధారణ ప్రయాణీకులు, ఆర్‌టిసి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసహనానికి గురికావాల్సి పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోకుండా సంయుక్తంగా ఆర్టీసి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రైవేటు ట్రావెల్స్, ఇతర వాహనదారుల దందాను అరికట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.





స్పోర్ట్స్ సిటీ భూములపై రైతులతో భేటీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సేకరించనున్న భూములకు సంబంధించిన రైతులతో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణప్రసాదు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో కలెక్టర్ జి.లక్ష్మీశ, సిఆర్‌డిఎ అధికారులతో కలిసి రైతులతో ఎంఎల్‌ఎ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గం అమరావతిలో భాగమైందన్నారు. ఇక్కడ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటయితే ఈ ప్రాంతం పూర్తిగా అభివద్ధి చెందుతుందని, ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పలు గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి, మూలపాడు, కేతనకొండ గ్రామాల్లో ఇప్పటికే అధికారులు గ్రామసభలు నిర్వహించారని తెలిపారు. ఈ గ్రామసభలలో ఎక్కువ మంది స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం తమ భూములు ఇచ్చేందుకు ఆసక్తి చూపారని తెలిపారు. ఆ మేరకు గ్రామసభల్లో తీర్మానాలు కూడా చేశారన్నారు. బూ సమీకరణ పద్ధతిలో భూములు సేకరించడం వల్ల రైతులకు ఎటువంటి నష్టం ఉండదన్నారు. పైగా రైతులకు కూడా రిటర్నబుల్ ఫ్లాట్స్ కేటాయించడంతో రైతులకు కూడా మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. ఆ భూములు వాణిజ్యపరంగా అభివద్ధి చెందుతాయన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎంఎల్‌ఎ వసంత



గన్నవరం మాజీ ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీమోహన్‌ను కస్టడీకి తీసుకెళుతున్న పోలీసులు

నకిలీ పట్టాల వ్యవహారంలో మాజీ ఎంఎల్‌ఎ వంశీని విచారించిన పోలీసులు

వార్త మెయిన్‌లో

అభివృద్ధికి ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

రూ.5 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రానున్న మూడేళ్లను స్వర్ణ కృష్ణాగా మార్చడానికి కృషి జరుగుతోందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తప్పు చేసిన వారికి శిక్ష పడటం ఖాయమన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కష్ణా జిల్లాను అభివద్ధికి కేంద్రంగా మారుస్తామన్నారు. పార్టీకి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కార్యకర్తలు అండగా నిలిచారన్నారు. ఎంత మంది నాయకులు పార్టీని వీడినా కార్యకర్తలు వీడలేదన్నారు. నాడు ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవం నినాదంతో ముందుకు వెళ్తే.. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగువారిని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలని శ్రమిస్తున్నారని అన్నారు. కుటుంబ సాధికార సారథుల నియామకం ద్వారా గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా.. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కష్ణా జిల్లా అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు అడుగులు వేస్తామన్నారు. ఈ జిల్లాను సిఆర్‌డిఎలో విలీనం చేయడం ద్వారా మరింత అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. మచిలీపట్నంనకు ప్రధాన తాగునీటి వనరైన బందరు కాల్వలో మురుగు చేరుతున్న నేపథ్యంలో కష్ణా నది నుండి బందరు వరకు పైపులైన్ల నిర్మాణానికి ఏర్పాట్లు చేయాల్సిందిగా మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిపాదించారు. పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ పామర్ బస్‌స్టేషన్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టాలని, అలాగే పసుపు, అపరాల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రస్తావించారు. గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఎస్ఇజడ్‌లను ఏర్పాటు చేయాలని, ఆ ప్రకారం తీర్మానం ప్రవేశ పెట్టాలని కోరారు. పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మాట్లాడుతూ బందరు రోడ్డుకు ఈస్ట్ బైపాస్, అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసి ప్రజలను ట్రాఫిక్ కష్టాల నుంచి గట్టెక్కించేలా తీర్మానించాలని విజ్ఞప్తి చేశారు. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక అభివద్ధి జరగాలంటే ఒక్కో నియోజకవర్గానికి 500 నుండి 1000 ఎకరాలు కేటాయించేలా చూడాలన్నారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఎన్టీఆర్ గహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంకా బిల్లులు పడలేదని, వారందరికీ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుకు చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. మహానాడులో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభివద్ధికి సంబంధించి పలు తీర్మానాలు చేశారు. ఈ తీర్మాలను జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ రావు ద్వారా రాష్ట్ర మహానాడులో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. జిల్లా నలుమూలల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



మహాసభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

సిపిఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శిగా మీరా

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఐ తిరువూరు నియోజకవర్గ సమితి రెండో మహాసభ శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం నసింహాద్రి శ్రీనివాసరావు సభా ప్రాంగణంలో జరిగింది. ముందుగా కమ్యూనిస్టు నాయకులు సుంకర వీరభద్రరావు విగ్రహానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పూలమాలలు వేశారు. తిరువూరు నియోజకవర్గ మొదటి శాసనసభ్యులు పేట రామారావు విగ్రహానికి పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పూలమాల వేశారు. నాయకులు మేకల డేవిడ్, మాలపాటి ఉదయ్. ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్య అరుణ పతాకాన్ని.ఆవిష్కరణ చేశారు. మహాసభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. తిరువూరు పట్టణంలో నిర్మించిన 1530 టీట్కో గహాలను లబ్ధిదారులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు పెనుమత్స దుర్గాభవాని, తూము కష్ణయ్య, చిలుకూరి వెంకటేశ్వరరావు, బుట్టి రాయప్ప, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా షేక్ నాగుల్ మీరాను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ : ఫ్రై డే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యాన భాను నగర్ వద్ద ఫ్రై డే- డ్రై డే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.

డిసిల్టింగ్ పనులు పూర్తి చేయాలి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో డీజిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం వెహికల్ డిపో, రైల్వే స్టేషన్, జండా చెట్టు, నైజాం గేట్ గాంధీ హిల్, కష్ణవేణి క్లాత్ మార్కెట్ వద్ద గల ఔట్ఫాల్ డ్రైన్లను, ఎంజీ రోడ్, బి ఆర్ పి రోడ్, నెహ్రూ రోడ్, లో బ్రిడ్జి ప్రాంతం, గణపతిరావు రోడ్ ప్రాంతాల్లో ఆయన పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT AVANIGADDA

O.S. No. 125/2021

Between :

State Bank of India, Koduru Represented by its Branch Manager, Koduru Branch ..... Plaintiff

AND

1) Polana Sindhuja

2) Polana Pamaja .... Defendants

To,

D1 : Polana Sindhuja, D/o (Late), Lakshmipathi, Hindu, age about 27 years, Studied, M.Tech, R/o D.No. 1-368, Ayyappa Swamy Temple Road, Weavers Colony, Koduru Village, Koduru Mandal, Krishna District.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది అయిన మీకు దావా సమను నిమిత్తం చివరిసారిగా వాయిదాను ది. 16-6-2025నాడు శ్రీ కోర్టు వారు దయచేసినారు. సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ తరఫు ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టునందు హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు. శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పబ్లికేషన్ ద్వారా మీకు దావా సమన్లు అమలు చేయటం జరుగుతుంది.

వాయిదా : 16-6-2025

అవనిగడ్డ.

తేది :23-5-2025 ఇట్లు

సనకా రగురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,

న్యాయవాది, అవనిగడ్డ.

సెల్ నెం : **9949988835.**

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గూడవల్లి గ్రామ కాపురస్తులు అయిన కొలుసు రామారావు గారి కుమారుడు కొలుసు వేణుగోపాల్ మరియు కొలుసు వేణుగోపాల్ గారి భార్య కొలుసు సముద్రవేణి అను మేము యావన్మందికి తెలియచేయునది ఏమనగా, మేము ఇద్దరమూ కలిసి ది.18.05.2025వ తేదీన మాకు గల ఆస్తులను గురించి నిడమానూరులో గల పి.ఎ.సి.యస్. నందు లోను పొందు నిమిత్తము గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు చేయబడిన నా ఒరిజినల్ దస్తావేజు నెం. 303/1994, తేది. 23.02.1994 గల దస్తావేజు మరియు దస్తావేజు నెం. 304/1994, తేది. 23.02.1994 గల రెండు దస్తావేజులను తీసుకుని వెళ్లుచుండగా మార్గమధ్యమున జిరాక్స్ సెంటరు వద్ద చూడగా కనిపించియుండలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్లకు తెలియచేయగలరు.

కొలుసు వేణుగోపాల్,

7330990046, 6304072835

CHANGE OF SURNAME

I, ABDUL MEHER W/o. ABDUL WAJEED (old name) GF-3, Sheetal Apartment, Pichaiah Street, Labbipet, Vijayawada, NTR District. My Name has been changed to **SHAIK MEHER W/o. SHAIK ABDUL WAJEED (New name)**. Hereafter my name is known as **SHAIK MEHER W/o. SHAIK ABDUL WAJEED.**

CHANGE OF SURNAME

I, ABDUL WAJEED S/o. ABDUL CHAN BASHA (old name) GF-3, Sheetal Apartment, Pichaiah Street, Labbipet, Vijayawada, NTR District. My Name has been changed to **SHAIK ABDUL WAJEED S/o. ABDUL CHAN BASHA (New name)**. Hereafter my name is known as **SHAIK ABDUL WAJEED S/o. ABDUL CHAN BASHA.**

మండల ప్రజా పరిషత్ పరిషత్ కార్యాలయం పెనుగంచిప్రోలు

ఎన్‌టిఆర్ జిల్లా

టెండర్ ప్రకటన తేది : **22.03.2025**

ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం. పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్ట్ ఏజెన్సీ పద్ధతి పై నిర్వహించుటకు గాను 2025-2026 ఆర్ధిక సంవత్సరమునకు 01-04-2025 నుండి 31-03-2026 వరకు సీల్డు టెండర్లు మండల పరిషత్ కార్యాలయం నందు ది.25-03-2025 వ తేదీ ఉదయం 11:00 గం నుండి 1:30 గం వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరుకాబడిన టెండరు దారులు సమక్షంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరవబడును ఇతర వివరముల కొరకు పనివేలలందు ఆఫీసులో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని పేరు	వ్యక్తుల సంఖ్య	టెండరు దరావత్ మొత్తము
1.	నైట్ వాచ్ మెన్	1	500/-
2	స్వీపర్ మరియు ఆఫీసు పనులు	1	

గమనిక :- గతములో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును మండల పరిషత్ నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. ఏ కారణం చేతనైనను టెండర్లు. MPDO గారికి రద్ద చేసే అధికారము కలదు. వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడువు ఏజెన్సీ ద్వారా స్వీకరించబడును

శ్రీ మార్కపూడి గాంధీ
మండల పరిషత్ అధ్యక్షులు
పెనుగంచిప్రోలు మండలం

శ్రీమతి జి. శ్రీను
మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి
పెనుగంచిప్రోలు మండలం

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.133/2024 in OS.No.255/2023

బిట్వీన్ :

దారా సోమేశ్వర రావు .... **DHR**

Vs

దూపగుంట్ల వీరవెంకట రమేష్ బాబు .... **JDR**

JDR : దూపగుంట్ల వీరవెంకట రమేష్ బాబు, S/o. నరసింహారావు, హిందువు, వయస్సు 56 సం.లు, వృత్తి: వ్యాపారం, డోరు నెం.4-32, కంభంపాడు గ్రామం, ఏ.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ప్రిన్సిపల్ JCJC

పై నెంబరు గల E.P లో నోటీసు అమలుజరుగు నిమిత్తం ఎన్నిసార్లు బేటా చెల్లించిననూ JDR కు నోటీసు అమలుజరిగి యుండలేదు. కావున శ్రీ కోర్టు వారు JDR కు నోటీసు పత్రికా ముఖంగా ప్రచురణ జరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులను దయ చేయించి యున్నారు. దరిమిలా JDR ది.27.06.2025 వ తేదీన ఉదయం 10.30 గంటలకు తాను స్వయంగా గానీ తన అడ్వకేట్ ద్వారా గానీ హాజరై శ్రీ కోర్టు వారికి తన సంజాయిషీని తెలుపుకొనవలసియున్నది. వాయిదా రోజున JDR కోర్టుకు రానియెడల శ్రీ కోర్టువారు JDRను ఎక్స్ పార్టీ చేసి తన పరోక్షమున E.P ను తీర్మానించెదరని శ్రీ కోర్టు వారి సంజాయిషీ పొంది పత్రికా ముఖంగా ప్రచురణ చేయించడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేదీ: 27-06-2025

దారా మాధవరావు ఎం.ఎ., బి.ఎల్.,

తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా

తిరువూరు సెల్ నెం.**9985108925**

పిటిషన్ నోటీసు ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం 7వ జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి సముఖమునకు

IA No.594/2024 in OS No.89/2014

Between

శ్రీమతి మానేపల్లి కళ్యాణి మహా లక్ష్మి వగైరాలు

పిటిషనర్లు/వాదులు

మానేపల్లి వీరభద్రరావు (died) వగైరాలు

రెస్పాడేంట్లు/ప్రతివాదులు

రెస్పాడేంట్లు నెం:9 & 10

9. Akella Annapurna w/o ASRV Gopalakrishna, Ramalingeswararaopeta 2nd lane, Vijayawada D.No.20-6-69A/2

10. Akella Jhureesh @ Jhareesh s/o ASRV Gopalakrishna, Plot No.101 H No.12-5-27/1, Maruthi Sagar Colony, Balanagar, Musapeta, Hyderabad or D.No.20-6-69A/2 Vijayawada Ramalingeswararaopeta 2nd lane,

పిటిషనర్లు/వాదులు మిమ్ములను ఫై నెంబరు OS No. 89/2014 దావా లో ప్రతివాదులు గా చేర్పించమని పై నెంబరు పిటిషన్ IA No. **594/2024** దాఖలు చేసినందున అందుకు మీరు మీ ఆక్షేపణలు తెలియచేయుటకు ఫై కోర్ట్ వారి ఎదుట **ది.23-06-2025** తేది ఉదయం **గం 10-30** ని" లకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

వాది తరపున అడ్వకేట్

చావలి కృష్ణా రావు

అడ్వకేట్,D.No.9-1-32 ,

ప్లీడర్లవీధి, పెద్దాపురం

మహారాజశ్రీ 15వ అదనపు జిల్లా జడ్జి, కృష్ణా, నూజివీడు వారి కోర్టులో

ఐ.ఎ.నెం. 939/23, ఐ.ఎ.నెం. 940/23

ఐ.ఎ.నెం. 941/23 ఇన్ ఎ.యస్.నెం.65/2017

బిట్వీన్:-

బయగాని జనార్ధనరావు (డైడ్)

మరియు ఇతరులు ...పిటీషనర్స్

మరియు

నాగుల మోహనరావు (డైడ్)

మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

టూ:- 4వ రెస్పాండెంట్

శ్రీమతి బెజవాడ రాధిక, భర్త: ఆదినారాయణ, C/o. నాగుల రవి, సాయిబాబా గుడి దగ్గర, ఖిల్లా రోడ్డు, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటీషన్స్‌లో పై కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ పుచ్చుకొనక ఎవేడ్ చేస్తున్నారు. పై నెంబరు పిటీషన్స్‌లో మీరు హాజరగు నిమిత్తం **ది. 30-06-2025వ తేదీకి** శ్రీకోర్టు వారు వాయిదా వేసినారు. సదరు **తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** లగాయితూ మీరు స్వయంగా గానీ, మీ తరఫు వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటీషన్‌లో మీకు గల ఆక్షేపణలను తెలుపుకొననియెడల మీ పరోక్షమందు పై పిటీషన్స్ కోర్టు వారిచే తీర్మానించబడును.

// By Order of the Court //

బోగోలు చంద్రశేఖరరావు

నూజివీడు అడ్వకేట్ నూజివీడు,

తేది:23-05-2025 సెల్: 91822 38726

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: SANGAREDDY DIST AT :: SANGAREDDY

I.A. NO. 462 OF 2025

IN

O.S NO. 486 OF 2023

Between:

Manapati Anitha ...Petitioner/Plaintiff

And

Gudepu Veera Reddy & others ...Respondents/Defendants

4) B. Jagan mohan rao, S/o B. Venkatramaiah, aged about 80 yrs, Occ: Agriculture, R/o:H.No: 1-135, Gudapadu village, Muvva mandal, Krishna district, Andhra Pradesh.

Please take notice that the Plaintiff herein has filed the above civil suit for seeking partition, separate possession and injunction and declare the registered sale deeds are null and void and not binding on plaintiff against defendants vide O.S. No.486 of 2022, and the said case is posted on 10-06-2025 at 10-30 A.M for your appearance, i.e., Defendant No. 4 either in person or through your Advocate to file your written statement in the matter if any, failing which the matter will be decided as per the record available with the court.

// BY THE ORDER OF THE HON'BLE COURT//

Sd/-

NIMMANAGOTI SRINIVAS,

Advocate

Office: Plot no. 14, Navya Nandana Vanam, Navya Nagar colony, Beeramguda, Aminpur Mandal, Sangareddy District-502032.

Cell No.9490356564.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: SANGAREDDY DIST AT :: SANGAREDDY

I.A. NO. 463 OF 2025

IN

I.A. No. 623 OF 2025

IN

O.S NO. 486 OF 2023

Between:

Manapati Anitha ...Petitioner/Plaintiff

And

Gudepu Veera Reddy & others ...Respondents/Defendants

4) B. Jagan mohan rao, S/o B. Venkatramaiah, aged about 80 yrs, Occ: Agriculture, R/o:H.No: 1-135, Gudapadu village, Muvva mandal, Krishna district, Andhra Pradesh.

Please take notice that the Plaintiff herein has filed the above civil suit for seeking partition, separate possession and injunction and declare the registered sale deeds are null and void and not binding on plaintiff against defendants vide O.S. No. 486 of 202, & the said case is posted on 10-06-2025 at 10-30 A.M for your appearance, i.e., Defendant No. 4 either in person or through your Advocate to file your written statement in the matter if any, failing which the matter will be decided as per the record available with the court.

// BY THE ORDER OF THE HON'BLE COURT//

Sd/-

NIMMANAGOTI SRINIVAS,

Advocate

Office: Plot no. 14, Navya Nandana Vanam, Navya Nagar colony, Beeramguda, Aminpur Mandal, Sangareddy District – 502032.

Cell No.9490356564.

రైతుల సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం : ఆర్‌డిఒ



మాట్లాడుతున్న ఆర్‌డిఒ బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-గన్నవరం : రైల్వే ఫ్లైఓవర్ విషయంలో చేపట్టిన భూసేకరణకు సంబంధించి రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం తెలిపారు. శుక్రవారం గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి జి. బాల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన గన్నవరం మండలం వెదురుపావులూరు గ్రామంలో ముస్తాబాద, కేసరపల్లి మార్గం లో గల రైల్వే గేటు పై నిర్మిస్తున్న రైల్ ఓవర్ బ్రిడ్జ్ ప్రాజెక్టు కు 1.99 ఎకరాల భూములకు, రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు కు 2.00 ఎకరాల భూముల భూ సేకరణ కి సంబంధించి భూ సేకరణ లో భూములు ఇస్తున్న రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అంగీకారం మేరకే భూసేకరణ జరుగుతుందన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో పరిహారం ఇచ్చిన తర్వాత భూములు తీసుకుంటామని తెలిపారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూసేకరణ లో రైతుల గల సమస్యలను, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని అర్జీ లు తీసుకున్నారు . రైతులు తెలిపిన సమస్యలను కృష్ణా జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించి సమస్యల ను పరిష్కరిస్తామని రైతులకు తెలియజేసారు .ఈ గ్రామసభలో గన్నవరం మండల తాశీల్దార్ కె. వి శివయ్య, ముస్తాబాద గ్రామ సర్పంచ్ వేము రాధాకృష్ణ, ముస్తాబాద గ్రామ రైతులు పాల్గొన్నారు .

25న విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు వైయస్సార్ బ్రిడ్జి మీద శ్రీకృష్ణదేవరాయలు, ఎస్వి రంగారావు, వంగవీటి మోహన రంగా విగ్రహాలను ఆవిష్కరణ, కవుతరంలో కైకాల సత్యనారాయణ, వంగవీటి మోహన్ రంగ విగ్రహాల ఆవిష్కరణ ఈనెల 25వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరగనున్నట్లు కాపు సేవా ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణను మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ, ఎంపీ బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరిస్తారన్నారు.



నూతన ఎంపిడిఒకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

పమిడిముక్కల ఎంపిడిఒగా సీతారామరాజు బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండల అభివృద్ధి అధికారిగా సీతారామరాజు పదవీ బాధ్యతలు శుక్రవారం చేపట్టారు. వీరులపాడు ఇఒపిఆర్డిగా పనిచేసిన సీతారామరాజు పమిడిముక్కల మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈఓ పిఆర్డి వెంకటేశ్వరరావు, కార్యదర్శులు ప్రసాద్, రమేష్, స్వామి పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లావ్యాప్తంగా నేరాలను నియంత్రించడం కోసం జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాల నిఘాతో నిరంతరం పరిశీలిస్తూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, ఆకతాయిల వేధింపులు మొదలగు వాటిని కట్టడి చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం గుడివాడ పట్టణ శివారులో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఇద్దరిని అదుపులోనికి తీసుకొని వారిపై గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అలాగే పెడన పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో మద్యం సేవిస్తున్న ఇద్దరిని గుర్తించి వారిపై కూడా కేసు నమోదు చేశారు.



రక్తపోటు నియంత్రణపై అవగాహన పెంచుకోవాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : రక్తపోటు నియంత్రణ పై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యస్ శర్మిష్ట తెలిపారు.ప్రపంచ అధిక రక్తపోటు నియంత్రణ మాసోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శుక్రవారం వైద్యాధికారుల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వైద్యాధికారులందరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో విరివిగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహారంలో అధిక ఉప్పు నియంత్రణ వల్ల అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చన్నారు. ప్రతినెల రక్తపోటు మరియు తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడం వలన అధిక రక్తపోటును గుర్తించి తగిన చికిత్స అందించి అనారోగ్య సమస్యలను ప్రారంభంలోనే నియంత్రించి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ రాఘవేంద్ర పటేల్ మాట్లాడుతూ అధిక రక్తపోటు నియంత్రణ మనందరి బాధ్యత అన్నారు. ఎన్సిడి స్క్రీనింగ్, క్యాన్సర్ అనుమానిత కేసుల రిఫెరల్‌పై వైద్య అధికారులకు నిర్దిష్ట సూచనలు ఇచ్చారు.ఈ సదస్సులో జిల్లా కార్యక్రమ నిర్వహణాధికారులు డా.హిమబిందు, జిల్లా స్థాయిలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కంకిపాడు : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాడిగడప మునిసిపల్ కమిషనర్‌కు ను సిపిఎం నాయకులు కలసి వినతిపత్రం శుక్రవారం అందించారు. యనమలకుదురులోని జన్మభూమి వంతెన వద్ద కార్నర్లో సుమారు 150 మీటర్ల రోడ్డు గుంటలు పడిపోయి, రాళ్లు పైకి వచ్చి ప్రజలు నడవడానికి కూడా తీవ్రమైన ఇబ్బందిగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించమని ఎమ్మెల్యే, కమిషనర్లకు అర్జీలు అందజేసినా ఇంతవరకూ పరిష్కరించలేదన్నారు. అలాగే యనమలకుదురు లాకుల వద్ద కనకదుర్గ గుడి ఎదురుగా చెత్త వేయటం వలన విపరీతమైన దుర్గంధంతో ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని, అక్కడ చెత్త డంపింగ్ కుండీని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే యనమలకుదురు ఒకటో వార్డులో పంచాయతీ పంపు విరిగిపోయి నిరుపయోగంగా ఉందని, దానిని బాగు చేయాలని కోరారు. రెండు మూడు రోజుల్లో సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి కాసిం, సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, సిపిఎం మండల నాయకులు షేక్ మస్తాన్ వలి, ప్రజానాట్య మండలి కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొండలబాబు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

ప్రజాశక్తి-మొవ్వ : కృష్ణాజిల్లా బాలల సంఘం ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి చినముత్తేవి గ్రామంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపు శిక్షణా కార్యక్రమాలు ముగిశాయి. చినముత్తేవి గ్రామంలో రావూరి అజయ్ భవన్‌లో బాలబాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తి గీతాలు, పర్యావరణం, సైన్స్ వివిధ అంశాల మీద కళారూపాలు ప్రదర్శించారు. అనంతరం బాలబాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా బాల సంఘం కన్వీనర్ కీర్తి ,మొవ్వ మండలం బాలల కన్వీనర్ శ్రీలక్ష్మి, గ్రామ పెద్దలు రావూరి రమేష్ ,మేరీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, గ్రామస్తులు భోగాది చంద్రశేఖర్, విష్ణు దాస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణ అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల నుండి రూ.136 కోట్ల నిధులు మంజూరైనట్టు ఆ నిధులతో అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియ కూడా త్వరలో పూర్తవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో ఏపి అర్బన్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్, సెంట్రల్ డిజైన్ ఆఫీస్, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్డిఏ, అమృత 2.0, స్పెషల్ గ్రాంట్, మంజూరైన నిధులతో గుడివాడ పట్టణంలో చెయ్యనున్న అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా విలేకర్లుతో మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల నుండి నిధులు మంజూరయ్యాయన్నారు. ఏపీ సిఆర్డిఏ నుండి రూ.8కోట్లు, స్పెషల్ గ్రాంట్ కింద రూ.10కోట్లు, అమృత 2.0లో భాగంగా రూ.116.34 కోట్లు, జనరల్ ఫండ్స్ నుండి రూ.1.56కోట్లు మొత్తం రూ.136 కోట్లు మంజూరయ్యాయన్నారు. మంజూరైన నిధులతో పట్టణంలోని పురపాలక సంఘ రెండు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల అభివృద్ధి, 13 కిలోమీటర్ల మేర డ్రైనేజీల అభివృద్ధి, ఎస్టిపి నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీ అర్బన్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎస్.ఇ నరసింహారావు, సెంట్రల్ డిజైన్ ఆఫీస్ ఎస్.ఇ శివకుమార్, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ



సిఐ బుచ్చిబాబు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : సమాజంలో వివిధ హోదాల్లో పనిచేసి రిటైర్ అయిన వద్దులను టార్గెట్గా చేసుకొని సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని మచిలీపట్నం ఆర్పేట సిఐ బుచ్చిబాబు పేర్కొన్నారు. శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ సామాజికపరంగా పేరు ప్రతిష్టలు కలిగి జీవనం గడుపు తున్న 60 ఏళ్ల పైబడిన వ్యక్తులను కేంద్రంగా చేసుకొని బెంగళూరు తదితర నగరాల నుంచి ఫోన్లు చేస్తూ మీరు డిజిటల్ అరెస్ట్ అయ్యారని మాయమాటలు చెప్పి లక్షల్లో దోచేస్తున్నారన్నారు.. ఇటీవల మచిలీపట్నంలో నలుగురు ఐదుగురు బాధితుల నుంచి కోటి రూపాయలు పైనే సైబర్ నేరగాళ్లు దోపిడీకి పాల్పడ్డారన్నారని, బాధితుల్లో విశ్రాంత ఉద్యోగులు న్యాయవాదులు ఉన్నారన్నారు. ఇటువంటి మోసపూరిత ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే ధైర్యంగా ఉండి సమీప పోలీస్ స్టేషన్ సంప్రదించడం కానీ 1930కి కాల్ చేయాలన్నారు.

మద్యం షాపులు తనిఖీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం షాపులు, బార్లను ఎక్సైజ్ సీఐ సీహెచ్ శేషగిరిరావు, ఎస్సై ఎన్. కళ్యాణి, విజయవాడ ఎన్ఫోర్స్‌మెంట్, సిబ్బందితో కలసి తనిఖీలు చేశారు. నిర్ణీత సమయం దాటి షాపులు తెరచి ఉండటంలేదని, ఎమ్మార్పీ మించి మద్యం విక్రయాలు, లూజ్ సేల్స్ జరగడంలేదని తనిఖీలో వెల్లడి అయ్యిందని సీఐ ఈసందర్భంగా తెలిపారు. అదేవిధంగా గురువారం రాత్రి నిర్దేశిత సమయం దాటిన తరువాత, శుక్రవారం తెల్లవారు ఝామున కూడా షాపుల వద్ద అమ్మకాలు జరగకపోవడం తనిఖీల్లో స్పష్టమైందన్నారు.

ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించకపోవడంపై జిల్లాకలెక్టర్ కు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనెల 14న జరిగిన గండిగుంట పంచాయతీ పరిధిలో జరిగిన రూరల్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీపీ చీలికల్పన, గండిగుంట సర్పంచ్ గెత్తంఅనుపమ, ఎంపీటీసీలు బందెల శ్రీనివాస్, గుండె పోతు రాజును ఆహ్వానించక పోవడంతో పాటు అక్కడ శిలా ఫలకంపై కూడా వారి పేర్లు లేకపోవడం ప్రోటోకాల్ పాటించకపోవడమే అని అన్నారు. వైసీపీకి చెందిన వారు కావడం వల్ల వారికి ప్రోటోకాల్ పాటించలేదని భావిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నట్టు వెంకటేశ్వరరావు తెలిపారు.

నేటి నుండి విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలోని ఉంగుటూరు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, గారపాడు, పొణుకుమాడు, ఎలుకపాడు, నాగవరప్పాడు, తుట్టగుంటపాడు, వెల్దిపాడు, తరిగొప్పల వేంపాడు గ్రామాలలో కొత్త లైన్ల ఏర్పాటు చేస్తున్నందునా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాసరావు వివరించారు. గ్రామాల ప్రజలందరూ సహకరించాలని కోరారు.

నూతన కమిటీకి పలువురు అభినందనలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఆటోనగర్ యూనియన్ నూతన ప్రెసిడెంట్‌గా రామ వెంకట దుర్గాప్రసాద్ (మెకానిక్ నాని)ను, కార్యదర్శిగా కొప్పునేని రాజువులును యూనియన్ సభ్యులు శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకట దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆటోనగర్లో ఉన్న సమస్యలను తీర్చి మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తానని అన్నారు. శ్రామికుల అవసరాలకు అనుగుణంగా ఆటోనగర్ను తీర్చిదిద్దుదామని తెలిపారు. నూతన ప్రెసిడెంట్‌గా ఎన్నికైన శ్రీ రామ వెంకట దుర్గాప్రసాద్‌ను పలువురు అభినందించారు. శ్రామికులకు కర్షకులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని తెలిపారు.

డమ్మీ పిస్టల్‌తో బెదిరించి రూ.10 లక్షలు డిమాండ్ చేసిన రౌడీషీటర్ అరెస్టు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్‌ను బెదిరించి రూ.10 లక్షలు డిమాండ్ చేసిన రౌడీ షీటర్ కొల్లి అశోక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిట్టేలకు చెందిన రౌడీషీటర్ కొల్లి అశోక్ రూ.10 లక్షలు ఇవ్వమని పిస్టల్ చూపించి బెదిరిస్తున్నారని కళాశాల ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై సిఐ గిరిబాబు తో కలిసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. శుక్ర వారం తిరు వూరు బైపాస్ రోడ్డులో గల ఎట్ హోమ్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా అశోక్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న డమ్మీ పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.


పోలీసుల అదుపులో అశోక్

వెండి చెంబు బహూకరణ

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని ముక్త్యాల గ్రామంలో గల శ్రీ భవానీ ముక్తేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివారికి నిత్య కైంకర్యముల నిమిత్తం మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన మైనేని గోవర్ధనరావు సుమారు 103 గ్రాముల వెండిచెంబు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త తరపున పి.రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



సచివాలయాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 1, 2, 9 సచివాలయాలను నగర పంచాయతీ కమీషనర్ జి. లోవరాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాల ని ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంకు వచ్చిన ప్రజలకు ప్రతి ఉద్యోగి అందుబాటులో ఉండాలన్నారు.



కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో టైలరింగ్ పై శిక్షణ ముగించుకున్న మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ శుక్రవారం స్థానిక బెంజ్ సర్కిల్ నందుగల వాసవ్య మహిళా మండలి నందు జరిగింది. ఈ శ్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ దాసరి శ్రీ లక్ష్మి మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి హెచ్‌సియస్ సహకారంతో కుట్టు శిక్షణ నివ్వడం కోర్స్ పూర్తి చేసిన 13 మందికి ఉచితంగా కుట్టు మిషన్లను అందజేయడం అభినందనీయమని ఆమె అన్నారు. పూర్వకాలంలో మహిళలు ఇళ్లకే పరిమితమయ్యేవారని కాని ఇప్పుడు మగవారితో సమానంగా వివిధ వత్తులను చేస్తూ కుటుంబ పోషనకు సహకారిగా ఉంటున్నారని ఆమె అన్నారు. సమాజంలో వచ్చిన ఈ మార్పు ఎంతో హర్షనీయమని వాసవ్య మహిళా మండలి నిర్విరామంగా మహిళల అభ్యుదయానికి ఎన్నో సంవత్సరాలుగా కృషిచేస్తుందని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కార్యదర్శి జి.రశ్మి, వాసవ్య మహిళా మండలి సిబ్బంది కె. విజయ, కోమలి, వరలక్ష్మి, హాసిని, చైతన్య పాల్గొన్నారు.



మలేరియాపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-వన్‌టౌన్

నగరంలోని హెచ్‌బీ కాలనీ, భవానిపురం ప్రాంతంలో శుక్రవారం 'డ్రై డే ఫ్రైడే' కార్యక్రమంలో భాగంగా 42, 43వ వార్డుల పరిధిలోని 125వ సచివాలయ హద్దుల్లో మలేరియా నివారణ, దోమల వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తపేట మలేరియా సబ్‌యూనిట్ ఆధ్వర్యంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్యామ్, సెక్టార్ సూపర్వైజర్ శివ శంకర్, యుపిహెచ్‌సి డాక్టర్ రాజా, హెల్త్ విజిటర్, సెక్షన్ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, శానిటేషన్, పిడిపి సిబ్బంది సమిష్టిగా ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక గృహ సముదాయాలు, పబ్లిక్ ప్రాంతాల్లో నిల్వ నీటి తొలగింపు, దోమలు పెరిగే ప్రాంతాల పరిశీలన, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష కార్యక్రమంలో పాల్గొని అధికారుల పని తీరును దగ్గర నుండి పరిశీలించారు. జ్వరంతో బాధపడుతున్న రోగులకు మెడికల్ ఆఫీసర్ వైద్య సేవలు అందించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అంతేకాక ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి, దోమల వల్ల కలిగే వ్యాధులపై అవగాహన కల్పించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, శుభ్రమైన వాతావరణం కొనసాగించేందుకు అధికారులు ప్రజలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగడంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మలేరియా సిబ్బంది

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి : ఎస్ఐ



ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని గంపలగూడెం ఎస్సై ఎస్ శ్రీనివాస్ కోరారు. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో ఎక్కువగా హెల్మెట్ ధరించనందున జరిగిన మరణాలేనని పేర్కొన్నారు. అనేక దఫాలుగా పోలీస్ శాఖ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇకనుండి నిర్బంధంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకే మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించరాదన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాలలో ప్రాణాలతో బయటపడవచ్చు అని వివరించారు. ఇకనుండి హెల్మెట్ లేనిదే గంపలగూడెం లోపలికి అనుమతి ఉండదని, అదేవిధంగా గంపలగూడెం నుండి ఇతర గ్రామాలకు వెళ్లేందుకు కూడా అదే పరిస్థితి ఉంటుందని వాహనదారులను హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కట్టలేరు సమీపన వాహనాలు తనిఖీ ఎస్సై ఎస్ శ్రీనివాస్ చేపట్టారు. ఈ తనిఖీల్లో మైనర్లు సైతం వాహనాలు నడపడంతో ఆగ్రహం చెందారు. పోలీస్ సిబ్బంది ఎక్కడికక్కడ వాహనాలు నిలిపివేసి తనిఖీలు చేయడంతో ట్రాఫిక్‌తో స్తంభించి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

27న వేదాద్రి ఆలయంలో వేలంపాటలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

వేదాద్రి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానముకు ఈ నెల 27న బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు తెలిపారు. దేవస్థానానికి అవసరమయ్యే గుకిరణా సరుకులు-సానిటేషన్ ఐటమ్స్ సరఫరా చేయుటకు, శ్రీ స్వామి వారి నిత్య అలంకరణ పూలు, పూల దండలు సరఫరా చేయుటకు, శేష వస్త్రములు సంవత్సర కాలపరిమితికి సరఫరా చేయుటకు దేవస్థాన కార్యాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుండి దేవదాయ శాఖ ఉన్నాతాధికారులు సమక్షంలో సీల్డు టెండర్లు, ఇ-టెండర్లు తెరవనున్నట్లు పేర్కొన్నారు.

సాంబార్ అన్నం పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వాసవి సేవా సమితి వందరోజుల చలివేంద్రం బాగంగా శుక్రవారం స్టీల్ కొట్ల సెంటర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో దాత సముద్రాల సుబ్రహ్మణ్యం బ్రదర్స్ సౌజన్యంతో వారి తల్లి సముద్రాల లక్ష్మీనర్సమ్మ వర్ధంతి సందర్భంగా సాంబార్ అన్నం, దద్దోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు బోజనపల్లి కామేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల సుబ్రహ్మణ్యం, పానకరరావు, భాస్కరరావు, సూర్యప్రకాశరావు, కేశవరావు వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నం సీతారామకృష్ణప్రసాద్, రాయపూడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





విఎంసి కళ్యాణ మండపం ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 48వ డివిజన్‌లో బ్రహ్మంగారి మఠం, తమ్మిన పోతురాజు విఎంసి కళ్యాణ మండపాలను ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు అనుగుణంగా ప్రశాంతమైన వాతావరణంలో కళ్యాణ మండపం నిర్మించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో సుమారు రూ.72 లక్షలతో 48వ డివిజన్‌లో రెండు కళ్యాణ మండపాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మండపాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూటమి నేతలు దేవిన నాగరాజు, దుర్గారావు, కూర్మారావు, డి.దుర్గారావు, జగదీష్, దుక్కా సాంబశివరావు, దేవిన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-తిరువూరు

తెలంగాణా రాష్ట్రం కాళేశ్వరంలో ఈనెల 24, 25 తేదీల్లో జరగనున్న సరస్వతీ నది పుష్కరాలకు తిరువూరు నుండి సూపర్ లగ్జరీ బస్సులు అదుపుతున్నట్లు డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. శని, ఆదివారాల్లో రాత్రి తొమ్మిది గంటలకు తిరువూరు బస్టాండ్ నుండి బయలు దేరి వయా ఖమ్మం, మహబూబా బాద్, భూపాల్ పల్లి మీదుగా తెల్లవారుజామున మూడు గంట కు కాళే శ్వరం వెళుతుందని చెప్పారు. పుష్కర స్నానానంతరం ఉదయం తొమ్మిది గంటలకు అక్కడ బయలుదేరి అదే రూట్ లో మధ్యాహ్నం మూడు గంటలకు తిరువూరు చేరుకుంటుందన్నారు. ఈ ప్రత్యేక బస్సులకు రానుపోను టికెట్ ధర రూ.1100 మాత్రమేనని, ఈ టికెట్లను ఆన్ లైన్‌లో బుక్ చేసుకోవచ్చని, లేదంటే తిరువూరు బస్టాండ్‌లో ఎటిబి ఏజెంట్ వద్ద నుండి పొందవచ్చని మేనేజర్ చెప్పారు.

దినచర్యలో యోగా భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-భవానీపురం: నగరంలోని సితార సెంటర్ సమీపంలో ఉన్న జువెనైల్ బాయ్స్ అబ్జర్వేషన్ హోమ్‌లో శుక్రవారం దత్త క్రియా యోగా సెంటర్ సహకారంతో కెబిఎన్ కళాశాలలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్లు యోగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. కెబీఎన్ కళాశాల వ్యాయామ అధ్యాపకులు డి.హేమ చంద్రరావు వివిధ యోగ అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్.సాంబ శివరావు నాడి సుద్ధి వ్యయామాలు, ఆసనాలు, ప్రాణాయామాలు వంటి అనేక యోగ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఎస్‌కెపివి హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి.నారాయణరావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో రోజువారి దినచర్యలో యోగ భాగస్వామ్యం కావాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేష్, డాక్టర్.ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్.కె.రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి.పవన్ కుమార్, ఎం.శాంతిబాబు, పి.గౌతమి దేవి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విజయవాడలోని ప్రభుత్వ అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ సూపరింటెండెంట్ పి.రామ్ మోహన్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా ఇన్స్టిట్యూషన్ కేర్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వి.దుర్గా ప్రసాద్, ఇంటెక్ ప్రొబేషన్ ఆఫీసర్ ఎం.అలీ హుస్సేన్ బేగ్ నిర్వాహకులను అభినందించారు.



యోగాపై అవగాహన కల్పిస్తున్న హేమచంద్రరావు

కృష్ణా జిల్లా

ప్రజాశక్తి

జిల్లా వార్తలు 5


శనివారం 24 మే 2025

యోగాంధ్ర నిర్వహణకు బృందాల ఏర్పాటు

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో యోగాంధ్ర – 2025 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు వివిధ బందాలను ఏర్పాటు చేస్తూ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంవత్సరపు అంతర్జాతీయ యోగా దినోత్సవం 'ఒకే భూమి ఒకే ఆరోగ్యం కోసం యోగా' అనే థీమ్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా మాసం నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో జిల్లాలో యోగాంధ్ర ప్రచారం–2025 కింద వివిధ కార్యక్రమాలు, పోటీలను సముచిత రీతిలో నిర్వహించడానికి ప్రభుత్వం సూచించిన విధంగా జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాస్థాయి యోగా శిక్షకులు, మండలాల వారీగా మాస్టర్ ట్రైనీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. యోగ సాధనపై అవగాహన కనీసం రెండు కోట్ల మందిని చేరుకోవాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుందని, ఈ మేరకు జిల్లాలోని అన్ని స్థాయిలలో యోగా సాధన శిబిరాలు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా జిల్లా ఎస్పీ, నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కన్వీనర్ గా, ఇతర అధికారులు కో కన్వీనర్, సభ్యులుగా మొత్తం 24 మంది కమిటీలో ఉంటారన్నారు. ఈ కమిటీ జిల్లా స్థాయిలో యోగ్గాంధ్ర 2025 కింద యోగాను నిర్వహించడం, జిల్లాలోని అన్ని స్థాయిలలో చేపట్టిన వివిధ కార్యకలాపాలను పర్యవేక్షించడం, గరిష్ట సంఖ్యలో ప్రజలు నమోదు చేసుకుని శిక్షణ పొందుతున్నారని నిర్ధారించుకోవడం జిల్లా స్థాయి నిర్వాహక కమిటీ మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు.

మండల స్థాయి కమిటీలో పట్టణంలో మున్సిపల్ కమిషనర్, గ్రామీణ ప్రాంతంలో ఎంపీడీవో చైర్మన్ గా, ఎంఈఓ కన్వీనర్ గా, ఇతర అధికారులు కో కన్వీనర్, సభ్యులుగా మొత్తం 9 మంది ఉంటారన్నారు. గ్రామ స్థాయి కమిటీలో గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, వార్డులో అడ్మిన్ సెక్రటరీ చైర్మన్ గా, వీఆర్వో, ప్రధానోపాధ్యాయులు, పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల గ్రామ సహాయకులు, ఏఎన్ఎంలు తదితరులు కన్వీనర్, కో కన్వీనర్, సభ్యులుగా మొత్తం 8 కమిటీలో ఉంటారని అందులో పేర్కొన్నారు.



'వరాల బేరం' పిల్లల కథల సంపుటి ఆవిష్కరణ

ప్రజాశకి- మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలో స్థానిక మహతి లలిత కళా వేదికలో శుక్రవారం కళ్ళేపల్లి తిరుమలరావు రచించిన 'వరాల బేరం' పిల్లల కథల సంపుటి ఆవిష్కరించారు. సభాధ్యక్షులు భవిష్య మాట్లాడుతూ ఇటువంటి పిల్లల కథలకు సంబంధించి మరిన్ని పుస్తకాలు రావాలన్నారు. ముఖ్య అతిథి, పుస్తక ఆవిష్కర్త శ్యుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని పెంచడానికి ఇటువంటి పుస్తకాలు దోహదపడతాయని పేర్కొన్నారు. గౌరవ అతిథి లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ బాల సాహిత్య అభివద్ధి జరగాలి అని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టి. పెద్దిరాజు, రచయిత కళ్ళేపల్లి తిరుమలరావు, రచయిత కళ్ళేపల్లి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

హంసలదీవి బీచ్ గేట్లు మూసివేతపై అసహనం

ప్రజాశక్తి–కోడూరు : తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా వెలుగొందుతున్న హంసలదీవి బీచ్ ఎంట్రన్స్ గేట్లు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అటవీ శాఖ అధికారులు మూసి వేయడంతో పర్యాటకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కర్నూల్, హైదరాబాద్, అనంతపురం, భద్రాచలం దూర ప్రాంతాల నుంచి హంసలదీవి బీచ్‌కి విచ్చేసామని కానీ ఇక్కడ గేట్లు మూసివేయడంతో నిరాశగా వెనుతిరగవలసి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారుల తీరుని మార్చుకొని ముందస్తు సమాచారాన్ని ఇవ్వాలని పర్యాటకులు కోరుచున్నారు.



దుర్గమ్మకు నృత్య కళార్చన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ కనకదుర్గమ్మవారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 6.30 నుండి భరత నత్యప్రదర్శన ఏర్పాటు చేశారు. విజయవాడ నగరానికి చెందిన శ్రీ నటరాజ నత్య కళాశాల విద్యార్థులు భక్తి శ్రద్దలతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి నత్య కళార్చన నిర్వహించారు. నత్యాచార్య రాయన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 15 మంది నత్య విద్యార్థులు తమ ప్రదర్శనలో భాగంగా పలు భక్తి కీర్తనలకు లయబద్దంగా నత్య ప్రదర్శన చేశారు. అనంతరం కళా బందానికి దేవాలయ సిబ్బంది శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు అందజేశారు.

ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకం కలిగించాలి



వైద్యశాలలో షెడ్డు ప్రారంభిస్తున్న బోడె ప్రసాద్

ప్రజాశక్తి–ఉయ్యూరు : ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న వైద్యులు కేవలం ఉద్యోగులుగా కాకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలందించడం సామాజిక బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే బోడె ప్ర సాద్ సూచించారు. ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలలో దాతల సహాయంతో ఏర్పాటుచే సిన విశ్రాంతి షెడ్డు, వాటర్ ప్లాంట్, ఇన్వెర్టర్, శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దాతల సహాయంతోనే అభివద్ధి సాధ్యమని, ప్రభుత్వ వైద్యశాలలో పలు అభివద్ధిపనులకు సహాయం చేసిన దాతలు అభినందనీయులన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు చికిత్సకోసం వస్తే మంచి వైద్యం, వైద్యసేవలు లభిస్తాయన్న నమ్మకం ప్రజల్లో కల్పించేలా వైద్యులు సేవలందించాలన్నారు. ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లే రోగుల సంఖ్య తగ్గి, ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చేవారి సంఖ్య పెరిగేలా చూడవలసిన బాధ్యత వైద్యులపై ఉందని, అందుకోసం ప్రభుత్వ వైద్యశాలలకు అవసమైనవి ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వైద్యశాల అభివద్ధికి చైర్మన్ మండవ జయదేవ్ చేస్తున్న కషి అభినందనీయమన్నారు. డీసీహెచ్ఎస్ ఏవీ శేషకుమార్ ఉయ్యూరు చైర్మన్ వి.సత్యనారాయణ, రోటరీక్లబ్ అధ్యక్షుడు సుబ్రమణ్యం, డాక్టర్ స్ఫూర్తి, అభివద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఉయ్యూరు నగరపంచాయతీ పరిధిలో పలు అభివద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గీతామందిర్ రోడ్డు, పోస్టాఫీసురోడ్డు వెడల్పు, డ్రెయినేజి నిర్మాణాకి, పలువార్డుల్లో వివిధ అభివద్ధిపనులకు శంకుస్థాపన చేశారు. చైర్మన్ సత్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి–పమిడిముక్కల : గ్రామాల అబివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. శుక్రవారం మండలంలోని వీరంకిలాకు కళ్యాణ మండపంలో అన్ని విభాగాల రెవెన్యూ, ఆర్థిక, ఇరిగేషన్ సచివాలయ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యం పేదరిక నిర్మూలన అని, గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం, తాగునీటి, విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని అన్నారు.మేడూరు, కృష్ణాపురం, తాడింకి తదితర గ్రామాల నుంచి వినతులు



స్వీకరించారు. తాసిల్దార్ నవీన్, ఈవోపిఆర్‌డి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు నాదెండ్ల సుబ్రహ్మణ్యం, బాబుజి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

ఇసెట్‌లో గుడివాడ వికాస్ రెయిన్బో పాఠశాల పూర్వ విద్యార్థినికి 57వ ర్యాంక్

ప్రజాశక్తి–గుడివాడ : ఈనెల 22న విడుదలైన 2025 ఈ సెట్ పరీక్ష ఫలితాలలో గుడివాడ వికాస్ రెయిన్బో పూర్వ విద్యార్థిని అద్భుత ప్రతిభ చూపి సంచలన ర్యాంకు సాధించిందని కరస్పాండెంట్ పుట్టి రామచంద్రశేఖర్ తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈసెట్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 57వ ర్యాంకు సాధించిన పాఠశాల విద్యార్థిని తురక మోనాలిసాను సత్యనారాయణపురంలోని వికాస్ రెయిన్బో పాఠశాలలో శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామచంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంతో పోటీ తత్వం కలిగిన ఈసెట్ పరీక్షల్లో తమ పాఠశాల పూర్వ విద్యార్థిని మోనాలిసా 57వ ర్యాంకు సాధించడం గొప్ప విషయం అన్నారు. మోనాలిసాను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రాథమిక దశలోనే వికాస్ రెయిన్బో పాఠశాలలో నేర్పిన అంశాలు తనకు ఇప్పుడు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం అరుణ, ప్రైమరీ హెచ్.ఎం వాణి, బయాలజీ సీనియర్ ఫ్యాకల్టీ విజయ్ వర్ధన్ పాల్గొన్నారు.

నేడు ఆర్‌టిసి డిపోలో వేలంపాట

ప్రజాశక్తి–గన్నవరం : ఎపియస్ఆర్‌టిసి గన్నవరం డిపోలో కమర్షియల్ ఆదాయంను పెంచుకునేందుకు ఖాళీ స్థలాలు లీజుకు ఇస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. అదేవిధంగా టేకు, వేప, గానుగ, దరిశనం, తంగేడు చెట్లను వేలం వేస్తామని, 24వ తేదీ మద్యాహ్నం మూడు గంటలకు ఆర్టీసీ గన్నవరం డిపో ఆఫీస్ వద్ద ఈ వేలం పాట నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఆసక్తిగల వ్యాపారస్థులు ఈ వేలంపాటలో పాల్గొనాలని కోరారు. ఇతర వివరాలకు 8790996090 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత



విద్యార్థులకు ప్రశంశా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రాము

ప్రజాశక్తి - గుడివాడ : ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు వివిధ అంశాలపై ప్రావీణ్యం పొందేలా విద్యావికాస్ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం తర్ఫీదు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం సంస్కత భారతి ఆధ్వర్యంలో విద్యా వికాస్ విద్యార్థులకు నెల రోజులపాటు అందించిన ప్రత్యేక సంస్కత తరగతుల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్కత భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్కత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సర్టిఫికెట్లు అందించారు. భాషలన్నింటికీ మాతభాష అయిన సంస్కతి విశిష్టత ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్కత భారతి నిర్వాహకురాలు పిన్నమనేని భవాని, కొమ్మినేని సాంబశివరావు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో వైపిసి ప్రసాద్, అర్జ ప్రసాద్, లింగమనేని స్రవంతి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి–పామర్రు : పామర్రుకు చెందిన బొమ్మరెడ్డి మాధవ రెడ్డి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని తన గృహంలోవిశ్రాంతి తీసుకుంటుండగా పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ శుక్రవారం ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, పంచాయతీ ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆరుమళ్ళ చిన్న, అప్పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాధవరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కైలే

నేటి నుండి థీమ్ ఆధారిత యోగాంధ్ర మాసోత్సవాలు

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ



ప్రజాశక్తి-విజయవాడ: వికసిత్ భారత్ స్ఫూర్తితో వెల్తీ, హెల్తీ, హ్యాపీ స్వర్ణాంధ్ర సాకారానికి పునాది పడేలా యోగాంధ్ర మాసోత్సవాలను ఈనెల 21న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కలెక్టరేట్లో ఆయన థీమ్ ఆధారిత యోగాంధ్ర మాసోత్సవాలపై మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని, కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో ప్రభుత్వం వీటిని నిర్వహిస్తోందని తెలిపారు. జిల్లాలో దాదాపు 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. దాదాపు 2,500 మంది యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకోనున్నామన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో ఏడు ట్రైనర్లు అందుబాటులో ఉంటారని, ఒక్కో ట్రైనర్ ఒక సెషన్‌కు 50 మందితో యోగాభ్యసనం చేయించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర నిర్వహణలో జిల్లాను ఆదర్శవంతంగా నిలిపేందుకు ప్రతిఒక్కరూ కషి చేయాలని కోరారు. శనివారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈనెల 25న జేఏసీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, 26న పోలీస్-హోంగార్డులు, 27న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, 28న ఆటో, లారీ డ్రైవర్లు, 29న క్రీడాకారులు, 30న కళాకారులు, 31న రైతులు, జూన్ 1న విద్యార్థులు 2న పారిశుద్ధ్య కార్మికులు, 3న కార్మికులు, 4న మాజీ సైనికులు, 5న వికలాంగులు, 6న లాయర్లు 7న స్వయం సహాయక సంఘాల సభ్యులు 8న నర్సింగ్ సిబ్బంది, 9న ఉపాధ్యాయులు, 10న ఉపాధిహామీ శ్రామికులు, 11న అంగన్వాడీ, హెల్త్ వర్కర్లు, 12న వైద్యులు, 13న మహిళా పారిశ్రామికవేత్తలు, 14న ఆటో టెక్నీషియన్లు, 15న మత్స్యకారులు, 16న కాలేజీ విద్యార్థులు, 17న సీనియర్ సిటిజన్‌లు, స్వాతంత్ర్య సమరయోధులు, 18న దేవాలయ ఉద్యోగులు, 19న ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు, 20న సెలబ్రిటీలతో థీమ్ ఆధారిత 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌తో యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలో బీఆర్‌టీఎస్ రోడ్డుతో పాటు గ్రామ, మండల, డివిజన్, మునిసిపల్, జిల్లాస్థాయిలో ప్రతిరోజూ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.

ప్రత్యేక పోటీల నిర్వహణ

యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని గ్రామ/వార్డు స్థాయిలో యోగా ఫర్ ఆల్, మండల స్థాయిలో యునిటీ త్రో యోగా, జిల్లాస్థాయిలో యోగా అండ్ యూత్ ఇతివత్తాలతో పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాస్థాయిలో విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, విజేతలకు అవార్డుల బహూకరణ ఉంటుందన్నారు. వ్యక్తిగత కేటగిరీలో ఆసనాల ప్రదర్శన (స్టాటిక్, డైనమిక్), సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్ అంశాల్లోనూ గ్రూప్ కేటగిరీలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు ఉంటాయన్నారు. ఆర్టిస్టిక్ యోగాలో యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే ఉంటాయన్నారు. అదేవిధంగా యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ రూపకల్పనతో పాటు యోగాపై వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ అంశాల్లోనూ పోటీలు నిర్వహించనున్నామని.. పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈసమావేశంలో జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, జిల్లా ఆయుష్ అధికారి డా. రామత్లేహి, ఆయుష్ వైద్యాధికారులు డా. వి.రాణి, డా. వై.రత్న ప్రియదర్శిని, డీపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీఎస్‌డీవో ఎస్ఏ అజీజ్, యోగా ట్రైనర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయవాడ: సెంట్రల్ నియోజకవర్గంలోని 62వ డివిజన్ పాయకాపురం చాపల మార్కెట్ సమీపంలో రూ. 57 లక్షల విలువ చేసే అభివద్ధి పనులకు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రూ. 200 కోట్లతో నియోజకవర్గంలో వివిధ అభివద్ధి పనులు జరుగుతున్నాయని, కొన్ని పనులు ఇప్పటికే పూర్తయినట్లు బొండా ఉమ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి పైడి శ్రీను, అధ్యక్షులు జలకం రాజారావు తదితరులుపాల్గొన్నారు.



శివాలయానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ సమీపంలోని పాలేటివొడ్డున గల మఠం శివాలయం పునర్నిర్మాణానికి చేడే నాగేశ్వరరావు, చేడే జనార్దన రావు, చేడే వెంకటేశ్వరరావు సంయుక్తంగా ఆలయ కమిటీ సభ్యులకు రూ.1.16 లక్షలు విరాళముగా అందచేశారు. ఈ కార్యక్రమంలో మఠం శివాలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

21 వరకు యోగాపై ప్రత్యేక కార్యక్రమాలు

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, ఎంఎల్ఎ బొండా

ప్రజాశక్తి-విజయవాడ : మంచి ఆరోగ్యానికి మించిన సంపద లేదని, అందుకే ప్రతిఒక్కరూ యోగాసనాలను అభ్యసిస్తూ ఆరోగ్య మహాభాగ్యాన్ని సొంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు సత్యనారాయణపురం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్, ఎంఎల్ఎ తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు యోగా విశిష్టతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆరోగ్యం గురించి శ్రద్ధ, ఆసక్తి ఉన్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి యోగా నేర్పేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎంఎల్ఎ బొండా మాట్లాడుతూ ఓ మంచి ఆలోచనతో అమలుచేస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకష్ణ నాయక్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీచ్ ఫెస్టివల్-2025కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు పరిశీలించారు. బీచ్ ఫెస్టివల్‌ను ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా, విజయవంతంగా బీచ్ ఫెస్టివల్ నిర్వహించేలా చూడాలని అన్ని శాఖల అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ బీచ్ ఫెస్టివల్‌లో ఏఏ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది, ఏమేమి ఏర్పాటు చేస్తున్నది, ఎంతమంది ప్రముఖులు కార్యక్రమానికి హాజరవుతారు, మొదలైన అంశాలను అక్కడ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సామాన్య ప్రజలు యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటారని, బీచ్‌కు వచ్చే మార్గాలన్నిటిలో ట్రాఫిక్ డైవర్షన్ సక్రమంగా నిర్వహిస్తూ వాహనాలన్నిటిని క్రమమైన పద్ధతిలో ఒకచోట పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడికక్కడ భారీ గేట్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. హెలిప్యాడ్ , సభా వేదిక, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. వాచ్ టవర్స్ ఏర్పాటు చేసి ప్రజలు ఎవరు లోతునకు వెళ్లకుండా పబ్లిక్ అడ్రస్ సింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేయాలన్నారు. గజఈతగాళ్లను, ఈతలో ప్రావీణ్యం ఉన్న వారిని అందుబాటులో ఉంచుకోవాలని, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వెనువెంటనే స్పందించేలాగా అన్ని శాఖలతో కలిసి విధులు నిర్వహించాలని అన్నారు. విఐపి వాహనాలను పార్కింగ్ చేసే సమయంలో ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజాభద్రత నేపథ్యంలో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు అక్కడ పరిస్థితులను సమీక్షిస్తూ ఆకతాయిల ఆగడాలకు అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ బీచ్ ఫెస్టివల్‌కు హాజరయ్యే ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తూ, తాగునీటి సదుపాయం ఇతర ఏర్పాట్లను చేయాలన్నారు.

ప్రజల మనిషి వల్లభనేని సాంబశివరావు

- కమ్యూనిస్టుగా ఆయన జీవితం స్ఫూర్తిదాయకం
- వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించడంతోపాటు నిలువ నీడలేని వేలమంది ప్రజలకు ఇళ్లస్థలాలు ఇప్పించిన సిపిఎం నాయకులు వల్లభనేని సాంబశివరావు జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సిపిఎం తెనాలి డివిజన్, దుగ్గిరాల మండల పూర్వ కార్యదర్శి వల్లభనేని సాంబశివరావు ద్వితీయ వర్ధంతి గురువారం రాత్రి దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో జరిగింది. తొలుత సాంబశివరావు అమరస్థూపం వద్ద నివాళులర్పించి పార్టీ పతాకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు ఆవిష్కరించారు. చిత్రపటానికి పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకరరావు, బాపట్ల జిల్లా నాయకులు అగస్టీన్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జెట్టి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఈమని అప్పారావు మాట్లాడూతూ సమస్యలపై అధ్యయనం చేయడంలోనూ, వాటి పరిష్కారానికి కృషి చేయడంలోనూ వల్లభనేని సాంబశివరావు తపించేవారన్నారు. దుగ్గిరాల మండలంలో పలు గ్రామాల్లో పేదలకు ఇళ్లస్థలాలు దక్కాయంటే దానివెనకు సాంబశివరావు కృషి ఉందన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా పూర్తిగా అధ్యయనం చేయడంలో ప్రత్యేకత ఉండేదన్నారు. సమస్యను అధికారులకు వివరించే సమయంలోనూ సమగ్ర సమాచారంతో ఉండేవారన్నారు.





సభలో మాట్లాడుతన్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకరరావు

ప్రస్తుత పాలకులు మతోన్మాద రాజకీయాలతో ప్రజల మధ్య చీలికలు తీసుకువస్తున్నారని, ఇటువంటి సమయంలో సాంబశివరావు స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ సమాజ సంక్షేమం కోసం పనిచేయాలని అన్నారు. పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జన్నా శివశంకరరావు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై వల్లభనేని సాంబశివ రావు అధ్యయనం చేయడంలోనూ మేటి అన్నారు. ముఖ్యంగా దుగ్గిరాల, తెనాలి ప్రాంతంలో పసుపు రైతుల సమస్యలపై ఆయన నిరంతరం పోరాడేవారన్నారు. కౌలు రైతుల సమస్యలపైనా, పేదలు, దళితులు అన్నివర్గాల సమస్యలపైనా ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు. సిపిఎం బాపట్ల జిల్లా నాయకులు బనిగల అగస్టీన్ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించడంలోనూ, కమ్యూనిస్టు నిబద్ధతను ఆచరించడంలోనూ ఆయనకు ఆయనే చాటి అని తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజు మాట్లాడుతూ ఎంతోమంది నాయకత్వాన్ని పార్టీలోకి తీసుకొచ్చిన సాంబశివరావు జీవితం ఆదర్శనీయం, అచరణీయమని అన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే జీవితంగా సాంబశివరావు పనిచేశారని, ఎంతోమందికి స్ఫూర్తిదాయమని తెలిపారు. న్యాయవాది యేమినేని స్టాలిన్ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించి పార్టీవైపు తీసుకురావడంలోనూ, ప్రజా సమస్యలను గుర్తించడంలోనూ సాంబశివరావు పాత్ర అనిర్వచనీయమని అన్నారు. సాంబశివరావు కుమారుడు సురేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టుగా అత్యంత విలువైన జీవితాన్ని గడిపిన ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. పార్టీ గుడివాడ డివిజన్ నాయకులు బి.వి.శ్రీనివాసరావు అరుణ, స్థానికులు కె.శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు బుస్సా చిరంజీవి, యుటిఎఫ్ నాయకులు వి.వి.వి.సతీష్‌బాబు, రైతు సంఘం మండల కార్యదర్శి బ్రహ్మేశ్వరరావు, చొక్కాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలకు అనుమతులు మంజూరు : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : గ్రామంలోని రైతులు, ప్రజల అవసరాల కోసం చెరువుల్లో మట్టి తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో వెంకట్రావు విలేకరులతో మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులలోని మట్టిని ప్రజల అవసరాల కోసం తరలించుకునేందుకు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చెరువుల్లో మీటర్ లోతు మాత్రమే మట్టితవ్వి ట్రాక్టర్లు, ఎడ్లబడలో మాత్రమే మట్టిని తరలించుకోవాలని చెప్పారు. ఆయా పంచా యతీల కి నామమాత్రం రుసుము చెల్లించి మట్టిని తోలుకోవాలన్నారు. రాత్రివేళ మట్టి తవ్వకాలు అనుమతులు ఇచ్చేది లేదని చెప్పిన ఆయన మట్టి తరలింపు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిపై అవాకులు చవాకులు పేలుతున్న జగన్మోహన్ రెడ్డి వైఖరిని ఆయన తప్పుపట్టారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా రాజధాని అమరావతిని మార్చాలని శక్తి వంచన లేకుండా కృషి చేశారని ఆయన కుయుక్తులు పారకపోవడంతో మూడు రాజధాని అంశాన్ని తెరపైకి తెచ్చారని గుర్తు చేశారు. గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను లాగేసి చంద్రబాబు ప్రతిపక్ష హోదా తీసేస్తానన్న జగన్ ఇప్పుడు ఏ విధంగా ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని నిలదీశారు. తాను అధికారంలోకి వస్తే సినిమా చూపిస్తానన్న జగన్ కామెంట్లు పై యార్లగడ్డ స్పందిస్తూ వైసీపీ ఎమ్మెల్యేల సంఖ్య 151 నుంచి 11 పడిపోయిందని, ముందు పార్టీని ఏ విధంగా బతికించుకోవాలో చూసుకోవాలని హితవు పలికారు.


మాట్లాడుతున్న యార్లగడ్డ వెంకట్రావు



ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై శుక్రవారం వివిధ ఆర్జిత సేవలు జరిగాయి. దేవాలయ సిబ్బంది క్యూ లైన్ల క్రమబద్ధీకరణ చేశారు. వైశాఖమాస బహుళపక్ష ఏకాదశి, శుక్రవారం సందర్భంగా సందర్శకులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ కుటుంబంతో సహా లక్షకుంకుమార్చన పూజలో పాల్గొన్నారు. అనంతరం వృద్ధులు, వికలాంగులకు ఘాట్ రోడ్‌లో ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాలను ఇఒ పరిశీలించి ఓం టర్నింగ్ వరకు ప్రయాణించారు.

27న బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి : మత సామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకై ఈనెల 27వ తేదీ సాయంత్రం వామపక్షాలు, దళిత సంఘాలు, క్రైస్తవ సంఘాలు, ముస్లిం సంఘాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో జరిగే బహిరంగ సభను, మంగళగిరిలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ సభను జయప్రదం చేయడానికి శుక్రవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వి.వి. జవహర్‌లాల్ అధ్యక్షత వహించారు. సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చంగయ్య మాట్లాడుతూ పహల్గాంలో గత నెల 22వ తేదీన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు బలిగొన్నరని అన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన వారిలో ముస్లింలు, హిందువులు ఉన్నారన్నారు.

పింఛన్ల లబ్ధిదారులతో మర్యాదగా మెలగాలి

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల నుండి ప్రతికూల స్పందన వస్తుందని, పనితీరు మెరుగుపరచుకొని వారితో మర్యాదగా వ్యవహరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పింఛను పంపిణీ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో డి ఆర్ డి ఏ పి డి హరిహరనాథ్ తో కలిసి పింఛను పంపిణీ అధికారులతో కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రతినెల అధికారులు ఐ వి ఆర్ ఎస్, 1100 కాల్ సెంటర్ ద్వారా ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాన్ని తీసుకుంటున్నారన్నారు. ప్రతి గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో కనీసం 5 మంది లబ్ధిదారుల స్పందనను తెలుసుకుంటున్నారన్నారు. జిల్లాలో గత మూడు నెలలుగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై పింఛన్దారులలో ప్రతికూల స్పందన వస్తోందన్నారు. అందుకు గల కారణాలు సకాలంలో పింఛను ఇస్తున్నామా లేదా నగదు మొత్తం కచ్చితంగా ఇస్తున్నామా లేదా సమయానికి ఇవ్వలేకపోతే వారికి నచ్చజెప్పి. మర్యాదపూర్వకంగా మాట్లాడుతున్నారా లేదా ప్రతి ఒక్కరూ విశ్లేషించుకోవాలన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారులు ఈ విషయమై చాలా తీవ్రంగా పరిగణిస్తూ లబ్ధిదారుల నుండి ప్రతికూల ప్రభావం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఇకనైనా ప్రతికూల స్పందనలు పునరావతం కాకుండా ఇదే మొదటి, చివరి హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పింఛన్ల ఏపీఓ సతీష్, పలువురు పింఛన్ పంపిణీ అధికారులుగా ఉన్న గ్రామ వార్డు సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

కంకిపాడు ఎఎంసి చైర్మన్ ప్రమాణస్వీకారం



ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం కంకిపాడు మార్కెట్ యార్డు ప్రాంగణంలో జరిగింది. అన్నే ధన రామకోటేశ్వరరావు (ధనయ్య) చైర్మన్‌గా, పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ బోడే ప్రసాద్ హాజరై మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి బెదిరింపులకు భయపడే వారి ఎవరూ లేరని అన్నారు. వచ్చే రెండు మూడు రోజుల్లో జగన్మోహన్ రెడ్డి కూడా జైలుకు వెళ్లడం ఖాయమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గన్నవర శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఆర్.టి.సి. చైర్మన్, కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ, కంకిపాడు ఎం.పి.పి. నెరుసు రాజ్యలక్ష్మి, జనసేన పార్టీ కష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రాము, జనసేన పార్టీ ఉమ్మడి కష్ణాజిల్లా ప్రచార కమిటీ కోడినేటర్ పులి కామేశ్వరరావు, తాడిగడప మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు హనుమాన్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కిశోర వికాసంపై అవగాహన


నందివాడ మండలంలో...


గుడ్లవల్లేరు మండలంలో..

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని కుదరవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో కిశోరీ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్. నాగశిరీష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్య నైపుణ్యాలు, కెరియర్ మార్గదర్శకం, ఉన్నత విద్య స్థిరమైన సంతోషకరమైన జీవితానికి దోహదపడుతుందని, ఆర్థిక స్వాతంత్ర్యం అందిస్తుందని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.నాగ శిరీష, మహిళా పోలీస్ , ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ముదునూరు అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 7వ సెషన్ ఉన్నత విద్య, నైపుణ్యాలు, కేరీర్ మార్గదర్శకత్వం పై గ్రామ సచివాలయాల కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ బేబీ సరోజిని, మహిళా సంరక్షణ కార్యదర్శి కెజియా పాల్గొని బాలికలతో ముఖాముఖి సంబాషిస్తూ వారి భావాలు గ్రహించి, సందేహాలు నివత్తిచేసి అవగాహన కల్పించారు. అంగన్వాడీ హెల్పర్లు, బాలికలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** కిషోర్ బాలికలు ఉన్నత విద్య, నైపుణ్యత కలిగి ఉండాలని గుడివాడ ఐసిడిఎస్ సిడిపిఓ అర్జా.విజయ ఫ్లోరెన్స్ అన్నారు. మండలంలోని అంగలూరు అంగనవాడి 1 సెంటర్ వద్ద కిశోర వికాసం శిక్షణా తరగతులను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య, నైపుణ్యత కెరీర్ మార్గదర్శకత్వం పై అవగాహన కల్పించారు. కిషోర్ బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకొని శారీరక పౌష్టికతను పెంపొందించుకోవాలని చూపించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈపూరి. వాణి, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



డిపో వద్ద హర్షం వ్యక్తం చేస్తున్న దృశ్యం

జిఒ అమలు పట్ల హర్షం

ప్రజాశక్తి - గుడివాడ : 1/19 జివో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలకు ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించి జీవోను అమలు చేయడంపై శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో వద్ద యూనియన్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో కార్యదర్శి జె.ఎల్.ఎన్.వి.కె మూర్తి మాట్లాడుతూ ఎన్ఎంయు పోరాటాల ఫలితంగా ఆర్టీసీ యాజమాన్యం జీవో అమలు చేశారన్నారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా నియమితులైన గోపీచంద్‌ను యూనియన్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు డిపో అధ్యక్షుడు వాసు, గ్యారేజ్ సెక్రెటరీ సురేష్, రీజనల్ కమిటీ సభ్యుడు బసవయ్య, ట్రెజరీ సారథి, నాగరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అన్నదానం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : చిన్నారి తనూజ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు గ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ రైతుల ప్రసాద్ దంప తులు మచిలీపట్నం సహాయ ఫౌండేషన్ ప్రాంగణంలో శుక్రవారం 120 మందికి అన్నదానం చేశారు. సహాయ ఫౌండే షన్ వ్యవస్థాపకులు ఉస్మాన్ భాష మహిళా విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఎంకు ఎంపి కేశినేని కృతజ్ఞతలు



విజయవాడ : ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాలల్లో ఢిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం రెండు వేల ఎకరాలు కేటాయించినందుకు సీఎం చంద్రబాబు కి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎంపి కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. డిఫెన్స్ క్లస్టర్ హబ్ రావటం వల్ల ఎంతో మంది నిరుద్యోగ యువతకి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం యువతకి ఉద్యోగావకాశాలు కల్పించటం కోసం రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటి కంపెనీలు తీసుకురావటానికి సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఔత్సాహిక ఎంటర్ ప్రెన్యూర్స్ కు డిఫెన్స్ పరిశ్రమ రంగంలో అడుగుపెట్టేందుకు చక్కని సదావకాశం ఏర్పడిందన్నారు. రాష్ట్రం పారిశ్రామ రంగంలో మరో ముందడుగు వేయటానికి సీఎం చంద్రబాబు బాటలు వేశారని కొనియాడారు. ఎన్టీఆర్ జిల్లా ప్రజల తరుపున, రాష్ట్ర ప్రజల తరుపున సీఎం చంద్రబాబుకి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



వినతిపత్రం ఇస్తున్న ఎండియు ఆపరేటర్లు

ఎండియు ఆపరేటర్ల నిరసన

ప్రజాశక్తి-మైలవరం: ఎండియు వ్యవస్థను రద్దు చేయవద్దంటూ మైలవరంలో ఎండీయూ ఆపరేటర్లు శుక్రవారం నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎండియూ ఆపరేటర్లు మాట్లాడుతూ ఎండియు వ్యవస్థను రద్దు చేయడం వల్ల జీవనోపాధి పొందుతున్న ఎన్నో కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఎండియు వ్యవస్థను రద్దు చేస్తుందని విమర్శించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ అబ్దుల్ దర్యాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం రెడ్డిగూడెం మండల కు చెందిన ఎండియూ ఆపరేటర్లు పాల్గొన్నారు.



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: యోగ విద్యను అభ్యసించడం వల్ల ఆరోగ్య పరిరక్షణ, మానసిక ఉల్లాసం కలుగుతాయని ప్రముఖ యోగ గురువు, శాంతి వన్ యోగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లంకె జనార్ధన్ పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో డ్వాక్రా గ్రూప్ మహిళలకు యోగాసనాలు, ప్రాణాయామం శుక్రవారం నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ సాధన వల్ల శారీరక మానసికమైన ఎన్నో రుగ్మతలను మందులు లేకుండా తగ్గించుకోవచ్చన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిల్లో చదివే వారి కోసం పాఠ్య పుస్తకాల్లో యోగ విద్యను ప్రవేశపెట్టాలన్న తలంపు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమ్య కీర్తన, రెవెన్యూ ఆఫీసర్ రామకృష్ణ పాల్గొన్నారు.

వీరులపాడు టిడిపి అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-వీరులపాడు: టిడిపి మండల అధ్యక్షునిగా నాల్గోసారి కె.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీనివాసరావు మండలంలోని కొనతాలపల్లి గ్రామానికి చెందిన వారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధుసూదన్‌రావు, భారతరెడ్డి, పల్లికంటి రోశయ్య, మద్దినేని లక్ష్మణరావు, జంపాల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షుకూర్ మృతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: సీనియర్ మైనారిటీ నాయకులు, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షేక్ అబ్దుల్ షుకూర్ (71) శుక్రవారం



మరణించారు. విజయ పాల కేంద్రంలో ఉద్యోగరీత్యా ఐఎన్‌టిసి అనుబంధ విభాగంగా పనిచేస్తూ అంచెలంచెలుగా మాజీ మంత్రి ఎంకె బేగ్ వద్ద పిఆర్‌ఓగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పని చేశారు. నగర మైనార్టీ అధ్యక్షుడిగా మూడు సార్లు, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడిగా, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులుగా కూడా సేవలు అందించారు. షుకూర్ భౌతికాయాన్ని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు సందర్శించి నివాళు లర్పించారు.

ప్రైవేట్ పాఠశాలలకు కంప్యూటర్లు పంపిణీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్, గన్నవరం: గతేడాది ఆగస్టులో సంభవించిన బుడమేరు వరద ముంపుకు గురైన ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో కంప్యూటర్లను అందించారు. నగరంలోని ఫన్‌టైమ్స్ రోడ్డులోని కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కంప్యూటర్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడమేరు వరదల్లో ఎన్టీఆర్ జిల్లాలోని సుమారు 67 పాఠశాలలు వరద ముంపుకు గురి కావటంతో ఆర్థికంగా నష్టపోయారు అన్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ నాయకులు తమ ఇబ్బందులను అప్పట్లో వరద సహాయక చర్యల్లో పాల్గొన్న తన దష్టికి తీసుకు వచ్చారని అన్నారు. ఇదే సమయంలో వరద ముంపు వల్ల ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న సుమారు 12 వేల మంది విద్యార్థులు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు వరద నీటిలో మునిగిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పుస్తకాలు అందచేసినట్లు తెలిపారు. వరద ముంపు కు గురైన పాఠశాలలకు సాయం తనతో పాటు తన స్నేహితులతో మాట్లాడి సిఎస్‌ఆర్ నిధుల నుంచి సుమారు 14 లక్షల విలువచేసే కంప్యూటర్లు కంప్యూటర్ పరికరాలను అందించేసినట్లు తెలిపారు. వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న 27 ప్రైవేటు పాఠశాలలకు కంప్యూటర్లు,ప్రింటర్లు, స్కానర్లనుఅందజేసినట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడంలో



సహకరించిన యార్లగడ్డకు, మంత్రి లోకేష్ బాబుకు ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు, నాయకులు ఫణి ప్రసాద్ ముక్తేవి, దేవినేని కిషోర్ కుమార్, గోన సాంబశివరావు, షేక్ ఇమామ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల పరిశీలనకు ప్రత్యేక బృందాలు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రొహిబిషన్ ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో మద్యం షాపులు, బార్లలో సమయ పాలన, ఇతర నియమ, నిబంధనలు సజావుగా అమలు జరిగేలా చేసేందుకు మూడు అంచెలలో స్పెషల్ టీములు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా మద్య నిషేధ అండ్ ఆబ్కారీ అధికారి ఎస్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్‌హెచ్‌వోలు, ఎన్ఫోర్సుమెంట్ లేదా ఈఎస్ టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు సిబ్బందితో టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మద్య స్థాయిలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎఇఎస్) అధ్వర్యంలో విజయవాడ నగర పరిధిలో ఒక టీము, రూరల్ జిల్లా పరిధిలో ఒక టీమును ఏర్పాటు చేశారు. అదేవిధంగా జిల్లాలో ప్రతి రోజు జిల్లా స్థాయిలో ఎక్సైట్ సూపరింటెండెంట్ లేదా అసిస్టెంట్ కమీషనర్ లేదా డిప్యూటీ కమీషనర్‌లలో ఒక అధికారి పర్యవేక్షిస్తారన్నారు. ఈ విధంగా ప్రత్యేక టీములు ఏర్పాటు చేస్తూ విజయవాడ డిప్యూటీ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 22న టి. శ్రీనివాసరావు, డి.సీ. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన సీనియర్ అధికారులు మరియు ఎస్‌హెచ్‌వో స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి, క్షేత్ర స్థాయి అధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వై.శ్రీనివాస చౌదరి, అసిస్టెంట్ కమీషనర్ ఎస్. శ్రీనివాసరావు (డిపిఇవో ఎన్టీఆర్ జిల్లా), జి.గంగాధరరావు (డిపిఇవో కష్ణా జిల్లా), ఎస్ఇఎస్ లు, ఉభయజిల్లాల ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాధమ్యాల ప్రకారం మద్యం వ్యాపారులు నియమ, నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు నిర్వహించుకోవలసినదిగా తెలియజేస్తున్నామన్నారు. ఎవరు నిబంధనలు అతిక్రమించినా వారిపై కేసులు నమోదు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా గత రాత్రి విజయవాడ నగరంలో స్వయంగా పెట్రోలింగ్ నిర్వహించి, ఎక్సైజ్ నియమ, నిబంధనల పకడ్బందీ అమలుకై సంబంధిత సీఐలకు తగు సూచనలు చేశారని జిల్లా మద్య నిషేధ అండ్ ఆబ్కారీ అధికారి ఎస్ శ్రీనివాసరావు ఆ ప్రకటనలో తెలిపారు.



సంపద తయారీ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కేతనకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి పి.లావణ్య కుమారి, డిప్యూటీ ఎంపీడీఓ వి. మనోజ్ తో కలిసి శనివారం సందర్శించారు. గ్రామస్తులకు తడి చెత్త-పొడి చెత్తపై అవగాహన కల్పించారు. మాస్కు, డైపర్స్, శానిటరీ నాప్ కిన్స్ లాంటి హానికరమైన చెత్తను రెడ్ బిన్లోను, తడి చెత్తను గ్రీన్ బిన్ లోను, పొడి చెత్తను బ్లూ బిన్లోను వేరుగా 3 డస్ట్ బిన్లలో వేరు చేయాలి. ప్రతిరోజు వేరు చేసిన చెత్తను పారిశుధ్య సిబ్బందికి వేరుగా అందించాలని కోరారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వానపాముల ద్వారా ఎరువు తయారీని పర్యవేక్షించారు. క్లాప్ మిత్రా లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేతన కొండ పంచాయతీ సర్పంచ్ నళీని అశాలత, కార్యదర్శి మౌనిక మరియు క్లాప్ మిత్రా లు, రామ సీతా పాల్గొన్నారు.



ఎన్ఎంయు హర్షం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఈ నెల 19న నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఈడీలతో జరిగిన చర్చల ఫలితంగా 1/2019 సర్క్యూలర్‌ను అమలుకు ఆదేశాలలిచ్చినందున ఇబ్రహీంపట్నం ఆర్‌టిసి డిపో వద్ద డిపో కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్క్యూలర్ అమలుకు అంగీకారం తెలియచేసిన మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావుకి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు బీవీ ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె.ఆంజనేయులు శేషగిరి, డ్రైవర్ అసోసియేషన్ కార్యదర్శి జెఎస్ రావు, గ్యారేజ్ అధ్యక్షులు శంకర్, వధూద్, మహిళా కార్యదర్శి శ్రీదేవి, ఎంవి రావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఆర్ఎస్ఐ బి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాక్టర్ యజమానులకు, డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ట్రాక్టర్ వల్ల ప్రమాదం జరిగితే భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని సూచించారు. అధిక



లోడ్‌తో వాహనాలు నడపకూడదని తెలిపారు. మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. అతి వేగంగా నడపడం వల్ల వాహనాన్ని అదుపు చేసే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. వాహనాల వెనుక, ముందు, పక్కలకు రేడియం స్టికర్స్ అంటించుకోవాలని, వాటిని తరచుగా శుభ్రపరుచుకోవాలనీ సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి వాహనం ఇచ్చినట్లయితే యజమానిపై కేసు నమోదవుతుందన్నారు. ఫిట్‌నెస్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

కంచికచర్ల టిడిపి అధ్యక్షునిగా కోగంటి

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండల టిడిపి అధ్యక్షునిగా కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికయ్యారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం పార్టీ పరిశీలకులు సమక్షంలో మండల టిడిపి సంస్థాగత ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు బచ్చుల బోసు, వై నూకానమ్మ, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



జోయాలుక్కాస్ డైమండ్ జ్యూయలరీ షో ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వరల్డ్స్ ఫేవరెట్ జ్యువలర్ జోయాలుక్కాస్, విజయవాడలో నవీకరించబడిన షోరూం శుక్రవారం సాయంత్రం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, శాసన సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ నగరంలో నూతనంగా షోరూం ప్రారంభించడం అభినందనీయని అన్నారు. జోయలుకాస్ చైర్మన్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ నగరంలో తమ సంస్థ షోరూం ప్రారంభించినట్లు తెలిపారు. గొప్ప పునః ప్రారంభోత్సవం సంబరంలో భాగంగా ప్రారంభించబడిన ఈ షో రూంలో ప్రీమియం డైమండ్ జ్యువలరీలో కట్ మరియు అన్ కట్ డైమండ్ మరియు అరుదైన మరియు ప్రత్యేకమైన కలక్షన్స్ యొక్క అద్భుతమైన శ్రేణిని అందిస్తోంది.అన్నారు., జోయాలుక్కాస్ రూ.1 లక్ష లేదా ఎక్కువ విలువైన డైమండ్ జ్యువలరీ ప్రతి కొనుగోలు పై షాపర్స్ కు ప్రతి కొనుగోలు పై తప్పనిసరిగా బహుమతితో పాటు వన్ గ్రామ్ గోల్డ్ కాయిన్ అందిస్తోందన్నారు. ద బ్రిలెయెన్స్ డైమండ్ జ్యువలరీ షో అనేది విజయవాడలో వినియోగదారులకు పరిచయం చేస్తున్నామన్నారు. ప్రత్యేకమైన డిజైన్లు, ఆలోచనాత్మకమైన ఆఫర్లతో ప్రత్యేకమైన అనుభవాన్ని రూపొందించామని అన్నారు.